

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 28-10-2026 | సంపుటి - 31 | సంచిక - 154 | రూ : 4 | పేజీలు: 8

రాష్ట్ర ప్రతిష్ఠ...
పెరిగేలా గ్లోబల్ సమిట్

- ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్: ఫ్యూచర్‌సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌తో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచ స్థాయిలో మరింతగా పెరిగే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 29న నిర్వహించే కర్టెన్‌రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు 7న నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ ఏర్పాట్ల పురోగతిపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఔత్సాహిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్‌పో, ఇండియాజాయ్ ఈవెంట్ల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ''నవంబరు మొదటివారంలోగా ప్రణాళికలు ఖరారు చేసుకొని పలు దేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సీఈవోలు, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. టెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన ప్రముఖుల గురించి చాటిచెప్పేలా హైదరాబాద్ మహానగర వ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలి. నగరంలో పలుచోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలి. వాతావరణ మార్పులు, కృత్రిమమేధ రంగాలకు సంబంధించిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానించాలి. తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించే నమూనాలకు ప్రాముఖ్యమివ్వాలి'' అని ఆదేశించారు. ఈ సందర్భంగా... యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్


తరువాయి 2లో



తెలంగాణలో
కరవు మండలాలు 365

- ఏకంగా 111 మండలాల్లో జటిలం
- 31 జిల్లాల్లో ఈ పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వ ప్రకటన
- బాధిత రైతుల జాబితాల రూపకల్పన
- వ్యవసాయ రుణాల రీషెడ్యూల్, ఉపశమన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు
- ఎల్‌నినో ప్రభావంతో 17% లోటు వర్షపాతం
- కేంద్రాన్ని రూ.20 వేల కోట్ల ఉపశమన ప్యాకేజీ కోరినట్లు వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలోని 365 మండలాల్లో కరవు నెలకొన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 33 జిల్లాల్లో పెద్దపల్లి, హైదరాబాద్ మినహా 31 జిల్లాలను ఈ జాబితాలో చేర్చింది. 111 మండలాల్లో తీవ్రంగా, 254 మండలాల్లో మధ్యస్థంగా పరిస్థితులు ఉన్నట్లు వెల్లడించింది. ఆయా మండలాల్లో తక్షణమే కరవు ఉపశమన చర్యలు ప్రారంభించాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) తరువాయి 2లో



తమిళనాడులో కలకలం..
17 మంది ఖైదీల జంప్

- తమిళనాడు తేని సబ్ జైలు నుంచి 17 మంది ఖైదీలు పరారీ
- ఫిట్స్ వచ్చినట్లు నాటకమాడి, గార్డులపై దాడి చేసి పలాయనం
- పరారైన ఖైదీల్లో ఒకరిని అటవీ ప్రాంతంలో పట్టుకున్న పోలీసులు
- మిగిలిన వారి కోసం 17 ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు
- పొరుగు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించిన అధికారులు

తమిళనాడులోని తేని జిల్లాలో ఒక సబ్ జైలు నుంచి 17 మంది ఖైదీలు తప్పించుకున్న ఘటన సంచలనం సృష్టించింది. సోమవారం రాత్రి తేక్కంపట్టి సబ్ జైలులో ఈ సంఘటన చోటుచేసుకుంది. జైలు సిబ్బందిపై తరువాయి 2లో

భారత్ చమురు దిగుమతులు
అమెరికా ఒత్తిడిపై కేంద్రం స్పష్టత

- రష్యా చమురు దిగుమతులపై అమెరికా ఒత్తిడి లేదన్న హర్దీప్ పురి
- యుద్ధానికి ముందు రష్యా చమురుపై భారత్ ఆధారపడింది 0.2 శాతమే
- రాయితీల కారణంగా యుద్ధం తర్వాత పెరిగిన రష్యా చమురు కొనుగోళ్లు
- సెప్టెంబర్‌లో పెరిగిన మధ్యప్రాచ్య చమురు దిగుమతులు
- గల్ఫ్ చమురుపై రాయితీలతో తగ్గిన రష్యా దిగుమతులు
- దేశ ప్రయోజనాలే కొనుగోళ్లలో కీలకమన్న కేంద్ర మంత్రి



రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను తగ్గించాలంటూ అమెరికా తమపై ఎలాంటి ఒత్తిడి చేయలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు, రాయితీల ఆధారంగానే చమురు కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకుంటు తరువాయి 2లో

నిర్ణయాలన్నీ ఏకగ్రీవమే
సుప్రీంకోర్టుకు ఈసీ స్పష్టత

- ఓటర్ల నమోదు ఫారం-6లో ఎలాంటి మార్పులు చేయలేదని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈసీ
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నామని వెల్లడి 2లో



రైల్వే జాబ్ అలర్ట్
1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీ



- దేశవ్యాప్తంగా స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్
- మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ
- నవంబర్ 25 దరఖాస్తులకు చివరి తేదీగా ప్రకటన
- అత్యధికంగా ముంబైలో 177, జమ్మూ-శ్రీనగర్‌లో 122 ఖాళీలు

నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త చెప్పింది.

తరువాయి 2లో



సీఈసీ జ్ఞానేశ్ నియామకంపై
ఈసీకి సుప్రీం నోటీసులు

- తదుపరి విచారణ నవంబర్ 17కు వాయిదా
- ఈసీ అఫిడవిట్‌పై స్పందనకు పిటిషనర్లకు రెండు వారాల గడువు
- ఫారం-6లో మార్పులపై విచారణలో వాదనలు
- 'సర్' నిర్ణయాలు ఏకగ్రీవమని ఈసీ వివరణ
- ఓటర్ల జాబితా నిర్వహణపై పిటిషన్లలో అభ్యంతరాలు 2లో

డేటా చట్టంపై
మీడియా సంస్థల సుప్రీం పోరు

- డిజిటల్ డేటా పరిరక్షణ చట్టంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మీడియా సంస్థలు 2లో
- జర్నలిజానికి మినహాయింపులు లేకపోవడంపై తీవ్ర ఆందోళన
- దర్యాప్తు జర్నలిజానికి, సోర్సుల గోప్యతకు ప్రమాదమని పిటిషన్‌లో వాదన
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు
- తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసిన ధర్మాసనం



తెలంగాణలో కరవు మండలాలు 365

హైదరాబాద్: రాష్ట్రంలోని 365 మండలాల్లో కరవు నెలకొన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 33 జిల్లాల్లో పెద్దపల్లి, హైదరాబాద్ మినహా 31 జిల్లాలను ఈ జాబితాలో చేర్చింది. 111 మండలాల్లో తీవ్రంగా, 254 మండలాల్లో మధ్యస్థంగా పరిస్థితులు ఉన్నట్లు వెల్లడించింది. ఆయా మండలాల్లో తక్షణమే కరవు ఉపశమన చర్యలు ప్రారంభించాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) సంజయ్ జాజు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌నినో కారణంగా జూన్ నుంచి సెప్టెంబరు వరకు వానాకాలంలో రాష్ట్రంలో 17% లోటు వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన కరవు ప్రకటనలో పలు అంశాలను పేర్కొంది. వానాకాలం పంటల సీజన్ అక్టోబరు 30తో ముగుస్తున్న నేపథ్యంలో విపత్తుల నిర్వహణ చట్టం2005ను అనుసరించి ప్రకటన విడుదల చేసింది.

ఎల్‌నినో తెచ్చిన చేటు

రాష్ట్రసాధారణవర్షపాతం 740.6మి.మీ.కాగా.. ఎల్‌నినో కారణంగా 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. మొత్తంగా జూన్‌సెప్టెంబరు మధ్య 17% లోటు ఏర్పడి సాగుతోపాటు వివిధ రంగాలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఏకంగా 18 జిల్లాల్లో సాగు పడిపోయింది. రాష్ట్రంలో 139.28 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం 126.06 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. వరి సాగు 69.19 లక్షల ఎకరాల నుంచి 57 లక్షల ఎకరాలకు అంటే 18% తగ్గింది. భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల్లో 585 టీఎంసీల నీటి నిల్వలకు గాను 179.63 టీఎంసీలే ఉన్నాయి. ఫలితంగా తాగునీటికి, వ్యవసాయానికి, విద్యుత్ ఉత్పత్తికి కటకట ఏర్పడింది. పశువుల మేతకూ కొరత ఏర్పడింది. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఈ నెల 23న రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ప్రత్యేకంగా సమావేశమై కరవు మండలాల ప్రకటనపై నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలో 10% గ్రామాలను నమూనాగా తీసుకున్న అధికారులు కరవు ప్రభావాన్ని అంచనా వేశారు. వర్షపాతం, వర్షాల మధ్య అంతరం, సాగు విస్తీర్ణంలో తగ్గుదల, నేలలో తేమ, భూగర్భ, ఉపరితల జలవనరుల లభ్యత వంటి ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకున్నారు.

తక్షణ ఉపశమన చర్యలు

కరవు ప్రాంతాల్లో వెంటనే ఉపశమన చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పౌర సరఫరాల కార్పొరేషన్లు తక్షణమే కరవు ప్రాంతాల్లో ప్రత్యేకంగా బాధితుల గుర్తింపును చేపట్టాలని సూచించింది.

రైల్వే జాబ్ అలర్ట్: 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీ

నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల (RRB) పరిధిలో 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ (CEN) నెం. 08/2026 కింద ఈ నియామక ప్రక్రియను చేపడుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు మంగళవారం నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25, 2026 వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని రైల్వే శాఖ స్పష్టం చేసింది. దేశంలోని వివిధ రైల్వే జోన్‌లలో ఈ ఖాళీలు అందుబాటులో ఉండటంతో, అభ్యర్థులు తమకు అనువైన ప్రాంతంలో పోటీ పడేందుకు అవకాశం లభించింది. మొత్తం ఖాళీల్లో అత్యధికంగా ఆర్ఆర్‌బీ ముంబై పరిధిలో 177 పోస్టులు ఉండగా, ఆ తర్వాత జమ్మూ శ్రీనగర్‌లో 122, చెన్నైలో 119 పోస్టులు ఉన్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే ముందు అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ఖాళీల వివరాలు వంటి పూర్తి సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని రైల్వే మంత్రిత్వ శాఖ సూచించింది.

ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్

ఇదిలా ఉండగా, సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లో అక్టోబర్ 31 వరకు ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ మరో ప్రకటనలో తెలిపింది. రాయితీ టికెట్లు, రిజర్వేషన్ కోటాలు, రైల్వే పాస్‌లు, గ్రూప్ బుకింగ్‌లపై ప్రధానంగా దృష్టి సారించి ఈ తనిఖీలు చేపడుతున్నారు. ప్రయాణికులు రాయితీలు, కోటాల కింద ప్రయాణిస్తున్నట్లయితే తమ అర్హతను నిరూపించేందుకు ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా చూపించాలని టికెట్ తనిఖీ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. ఆధార్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, ప్రభుత్వ గుర్తింపు కార్డు, విద్యార్థి ఐడీ కార్డు వంటివాటిని అసలు పత్రాల రూపంలోనే చూపించాలి. ఫోన్‌లో ఉన్న ఫోటో లేదా జిరాక్స్ కాపీలను అంగీకరించబోమని అధికారులు తేల్చిచెప్పారు. రైల్వే స్టేషన్లతో పాటు లోకల్ రైళ్లలోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.

భారత్ చమురు దిగుమతులు: అమెరికా ఒత్తిడిపై కేంద్రం స్పష్టత

రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను తగ్గించాలంటూ అమెరికా తమపై ఎలాంటి ఒత్తిడి చేయలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు, రాయితీల ఆధారంగానే చమురు కొనుగోళ్లపై నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు ఉక్రెయిన్ యుద్ధానికి ముందు చాలా తక్కువగా ఉండేవని పురి గుర్తుచేశారు. అప్పట్లో దేశ చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 0.2 శాతమేనని చెప్పారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురుపై లభించిన రాయితీల కారణంగా దిగుమతులు పెరిగాయని వివరించారు. అయితే, ఇటీవల పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోందని మంత్రి తెలిపారు. మధ్యప్రాచ్య దేశాల నుంచి చమురు సరఫరాలు పెరుగుతున్నాయని, ఆ ప్రాంతం నుంచి మరింత చమురు సరఫరా అవుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో మధ్యప్రాచ్య దేశాల నుంచి భారత్ దిగుమతులను పెంచుకుంది. అదే సమయంలో చైనా నుంచి పోటీ పెరగడం, గల్ఫ్ దేశాల చమురుపై రాయితీలు లభించడంతో భారత రిఫైనరీలు రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించినట్లు నౌకల రవాణా గణాంకాలు వెల్లడించాయి. రష్యా చమురు కొనుగోళ్లు ఇతర దేశాల చమురు ధరలతో పోలిస్తే ఎంత రాయితీ లభిస్తుందనే అంశంపై ఆధారపడి ఉంటాయని పురి తెలిపారు. ''చివరకు ప్రతి నిర్ణయం దేశ ప్రయోజనాల ఆధారంగానే తీసుకుంటాం'' అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, రష్యా ఇంధన ఎగుమతులపై కొత్త ఆంక్షలు,సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్టోబర్‌లో జాతీయ ప్రయోజనాల నిబంధనల కింద మినహాయింపులు ఇచ్చారు. దీంతో భారత్‌పై విధించే అవకాశం ఉన్న భారీ సుంకాల నుంచి కొంత ఉపశమనం లభించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య కూడా భారత్ ఇంధన సరఫరాలను స్థిరంగా కొనసాగించిందని పురి గతంలో పేర్కొన్నారు. రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఇంధన డిమాండ్ పెరుగుదలలో దాదాపు నాలుగో వంతు భారత్ నుంచే ఉంటుందని ఆయన తెలిపారు.

సీఈసీ జ్ఞానేశ్ నియామకంపై
ఈసీకి సుప్రీం నోటీసులు...

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పనితీరును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు భారత ఎన్నికల సంఘానికి (ఈసీ) నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ స్పందన తెలియజేసేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. విచారణ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ దోలా సేన్ తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం 6లో మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై ఆమె అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఫారం 6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు ఈసీ పత్రికా ప్రకటనలో పేర్కొందని ఆమె ఆరోపించారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి.. పరిశీలిస్తామని తెలిపారు. మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఫారం 6ను మూడు సర్ ఉత్తర్వుల ద్వారా మార్చారన్న ఆరోపణను కూడా తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకత, ఓటర్ల జాబితా నిర్వహణకు ఉపయోగించే ERONET వ్యవస్థలో అధికారాల కేంద్రీకరణ, ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపులపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలను పట్టించుకోకుండా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారంటూ గతంలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివాదం మరింత చర్చనీయాంశమైంది. అయితే, 'సర్'కు సంబంధించిన తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఈసీ స్పష్టం చేసింది.

తమిళనాడులో కలకలం..
17 మంది ఖైదీల జంప్

తమిళనాడులోని తేని జిల్లాలో ఒక సబ్ జైలు నుంచి 17 మంది ఖైదీలు తప్పించుకున్న ఘటన సంచలనం సృష్టించింది. సోమవారం రాత్రి తేక్కంపట్టి సబ్ జైలులో ఈ సంఘటన చోటుచేసుకుంది. జైలు సిబ్బందిపై దాడి చేసి ఖైదీలు పరారైనట్లు అధికారులు వెల్లడించారు. పరారైన వారిలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మిగిలిన వారి కోసం భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. పరారైన 17 మంది ఖైదీలు ఒకే సెల్‌లో ఉన్నారు. సోమవారం రాత్రి సమయంలో తమలో ఒకరికి ఫిట్స్ (మూర్ఛ) వచ్చినట్లు నాటకమాడారు. దీంతో జైలు సిబ్బంది వెంటనే స్పందించి సహాయం అందించేందుకు సెల్‌లోకి ప్రవేశించారు. ఇదే అదునుగా భావించిన ఖైదీలు ఒక్కసారిగా వారిపై దాడి చేశారు. ఈ దాడిలో ఒక గార్డు తలకు తీవ్ర గాయమవగా, అతడిని ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి. సిబ్బందిని గాయపరిచిన అనంతరం ఖైదీలు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై సౌత్ జోన్ ఐజీ విజయేంద్ర బిదారి స్పందించారు. పరారైన ఖైదీల్లో మధురైకి చెందిన ఒకరిని జైలు వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. మిగిలిన 16 మంది కోసం 17 ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు. పొరుగున ఉన్న మధురై, దిండుగల్ జిల్లాలతో పాటు కేరళలోని ఇడుక్కి జిల్లాలోనూ హై అలర్ట్ ప్రకటించారు. అన్ని సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. పరారైన ఖైదీల ఫోటోలను అన్ని పోలీస్ స్టేషన్లకు, ప్రజలకు చేరేలా ప్రసార మాధ్యమాల్లో విడుదల చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నిర్ణయాలన్నీ ఏకగ్రీవమే
సుప్రీంకోర్టుకు ఈసీ స్పష్టత

ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు ఉపయోగించే ఫారం 6లో ఎలాంటి మార్పులు చేయలేదని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఆదేశాల ద్వారా ఫారం 6ను సవరించారంటూ వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చిచెప్పింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టులో ఒక కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఎస్ఐఆర్ ఆదేశాల్లో భాగంగా జతచేసిన డిక్లరేషన్ అనేది ఫారం 6లో భాగం కాదని, అది ఒక ప్రత్యేక పత్రమని ఈసీ తన అఫిడవిట్‌లో వివరించింది. దరఖాస్తుదారుల అర్హతను సులభంగా నిర్ధారించేందుకే ఈ ఏర్పాటు చేశామని పేర్కొంది. ఈ డిక్లరేషన్ ద్వారా దరఖాస్తుదారులు తమ కుటుంబ సభ్యుల (తల్లిదండ్రులు/తాతయ్యలు) వివరాలను గత ఓటర్ల జాబితాలతో అనుసంధానించవచ్చని, దీనివల్ల అదనపు పత్రాలు సమర్పించాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపింది. ఫారం 6ను సవరించే అధికారం కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని, తమకు లేదని స్పష్టం చేసింది.ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం నొక్కి చెప్పింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ముగ్గురూ కలిసి ఆమోదించిన తర్వాతే ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపింది. కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వచ్చిన వార్తలను ఖండించింది. ఫైళ్లు ఒక కమిషనర్ నుంచి మరో కమిషనర్‌కు, చివరకు సీఈసీ వద్దకు వెళ్తాయని, ముగ్గురి సంతకాలతోనే నిర్ణయాలు అమలవుతాయని తమ అంతర్గత ప్రక్రియను వివరించింది. కేవలం వార్తాపత్రికల కథనాలను ఆధారంగా చేసుకుని దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాలని ఈసీ సుప్రీంకోర్టును కోరింది. చట్టప్రకారం వార్తా కథనాలకు సాక్ష్యంగా ఎలాంటి విలువ ఉండదని వాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టం పరిధిలోనే తాము వ్యవహరించామని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టనుంది.

డేటా చట్టంపై మీడియా సంస్థల సుప్రీం పోరు

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (DPDP) చట్టం, 2023లోని కీలక నిబంధనలు జర్నలిజం మనుగడకే ప్రమాదకరంగా మారాయంటూ దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జర్నలిజానికి ప్రత్యేక మినహాయింపులు ఇవ్వకపోవడం వల్ల దర్యాప్తు కథనాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, ప్రచురితమైన వార్తలను తొలగించాల్సి వస్తుందని, రహస్య సోర్సుల వివరాలు బయటపెట్టాల్సి వస్తుందని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలోని 21 ప్రముఖ మీడియా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (DNPA) ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండా చట్టంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. పౌరుల హక్కులు,మీడియా హక్కుల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని సీజేఐ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేస్తూ, ఈ అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

*** జర్నలిజానికి ముప్పు తప్పదు: పిటిషనర్ల వాదన**

DNPA తరఫున సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ, ఈ చట్టం "ముందస్తు సెన్సార్‌షిప్" విధించేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక వార్తా కథనం రాయాలంటే, అందులోని వ్యక్తుల అనుమతి కోసం ఎదురుచూడాల్సి వస్తే, ఇక వార్త అనే భావనకే అర్థం ఉండదు. ఈ చట్టం వల్ల న్యూస్ రూమ్‌లు మూతపడతాయి" అని ఆమె కోర్టుకు వివరించారు. గతంలో తీసుకొచ్చిన డేటా పరిరక్షణ చట్టాల ముసాయిదాలలో జర్నలిజానికి మినహాయింపులు ఉండేవని, కానీ తుది చట్టంలో వాటిని తొలగించారని ఆమె గుర్తు చేశారు. చట్టంలోని సెక్షన్ 7, 17(2), 18, 19, 27, 29, 36, 37, 44(3) లతో పాటు, DPDP రూల్స్, 2025లోని 16, 17, 23 నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19(1)(a)లకు విరుద్ధంగా ఉన్నాయని, వాటిని రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ నిబంధనల ప్రకారం, ప్రచురితమైన కథనాలపై వ్యక్తులు అభ్యంతరం తెలిపితే, వారి డేటాను తొలగించాల్సి వస్తుంది. ఇది చారిత్రక రికార్డులను సైతం మార్చే ప్రమాదం ఉందని వారు వాదించారు. అలాగే, సెక్షన్ 36 ప్రకారం, ప్రభుత్వం ఎలాంటి జ్యుడీషియల్ పర్యవేక్షణ లేకుండా మీడియా సంస్థల నుంచి సమాచారం కోరవచ్చని, ఇది రహస్య సోర్సుల గోప్యతకు భంగం కలిగిస్తుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.250 కోట్ల వరకు జరిమానా విధించడం చిన్న, ప్రాంతీయ మీడియా సంస్థల మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని తెలిపారు.

ఆర్‌టీఐ చట్టం నిర్వీర్యం

ఇదే చట్టంలోని సెక్షన్ 44(3) ద్వారా సమాచార హక్కు (RTI) చట్టం, 2005లోని సెక్షన్ 8(1)(j)ని సవరించడాన్ని కూడా పిటిషనర్లు సవాల్ చేశారు. ఈ సవరణ వల్ల, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కూడా వ్యక్తిగత సమాచారాన్ని పొందడం కష్టతరం అవుతుందని, ఇది పారదర్శకతకు గొడ్డలిపెట్టు అని వాదించారు. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం 2025లో నోటిఫై చేసింది. 2027 మే నుంచి పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది. జర్నలిజానికి మినహాయింపులు కోరుతూ DNPA ఇప్పటికే కేంద్ర సమాచార, ప్రసార, ఐటీ మంత్రిత్వ శాఖలతో చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈయూ, యూకే, సింగపూర్ వంటి దేశాల్లోని డేటా చట్టాల్లో జర్నలిజానికి స్పష్టమైన మినహాయింపులు ఉన్నాయని పిటిషనర్లు గుర్తుచేశారు. కేంద్రం ఇచ్చే సమాధానం తర్వాత ఈ కేసు విచారణ కీలక దశకు చేరుకోనుంది.

రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగేలా గ్లోబల్ సమిట్

హైదరాబాద్: ఫ్యూచర్‌సిటీలో నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌తో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచ స్థాయిలో మరింతగా పెరిగే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 29న నిర్వహించే కర్టెన్‌రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు 7న నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ ఏర్పాట్ల పురోగతిపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఔత్సాహిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్ ఈవెంట్ల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ''సవంబరు మొదటివారంలోగా ప్రణాళికలు ఖరారు చేసుకొని పలు దేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సీఈవోలు, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. టెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన ప్రముఖుల గురించి చాటిచెప్పేలా హైదరాబాద్ మహానగర వ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలి. నగరంలో పలుచోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలి. వాతావరణ మార్పులు, కృత్రిమమేధ రంగాలకు సంబంధించిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానించాలి. తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించే నమూనాలకు ప్రాముఖ్యమివ్వాలి'' అని ఆదేశించారు. ఈ సందర్భంగా... యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ (ఏవీజీసీ) రంగానికి సంబంధించి ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్లపై అధికారులు సీఎంకు వివరించారు. సమీక్షలో సీఎస్ సంజయ్‌జాజు, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవో బి.అజిత్‌రెడ్డి, ఐటీశాఖ ఉపకార్యదర్శి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

'వాతావరణ మార్పుల'పై ప్రత్యేక చర్చ

ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న ఎల్‌నినో కరవు పరిస్థితులపై డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమిట్‌లో ప్రత్యేకంగా చర్చించనున్నారు. సదస్సులో ఈసారి... 'ఇన్వెస్ట్ తెలంగాణ' ప్రధాన థీమ్‌తోపాటు 'క్లైమేట్ ఛేంజ్'ను సబ్ థీమ్‌గా చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ''వాతావరణ మార్పులపై ప్రత్యేక సెమినార్ నిర్వహించండి. ఇతర దేశాల్లో విజయవంతమైన విధానాలు, సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలు, అంతర్జాతీయ అనుభవాలను అధ్యయనం చేసేలా అందులో చర్చ జరగాలి. వాతావరణ శాఖ నిపుణులతోపాటు వివిధ యూనివర్సిటీలు, సంబంధిత రంగాల నిపుణులను సదస్సుకు ఆహ్వానించాలి'' అని స్పష్టంచేశారు.

రైతుల సమన్వయంతో రీసర్వే పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,ఖైంసా : రైతులను సమన్వయం చేసుకుంటూ భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కుంటాల మండలం రాజాపూర్ తాండలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో చేపడుతున్న సర్వే పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి సర్వే చేపట్టాలని సూచించారు. సర్వే ప్రక్రియలో రైతులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. సర్వే సమయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సర్వే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన భూదాన్ పోచంపల్లి ఎస్ఐ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ రూరల్ సిఐగా మన్మధ కుమార్ ఆదివారం బాధ్యతను చేపట్టిన విషయం విధితమే. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ మన్మధకుమార్ ను భూదాన్ పోచంపల్లి ఎస్ఐ జగన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి, స్వాగతం పలికారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారం, వార్డుల్లో సమస్యల పరిశీలన



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్,మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్నాయక్ పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లతో మాట్లాడి ఓటు నమోదు ప్రక్రియను వివరించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు.స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోడ రవి,సల్వాది దిలీప్కుమార్, మహమ్మద్ ఖలీల్, బొల్లు రాజు, పుచ్చకాయల సరిత, నిమ్మల శ్రీనివాస్,కాంగ్రెస్ పట్టణ ఇన్చార్జి వాకర్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 17 మందికి జైలు శిక్ష

*** రూ.22,500 జరిమానా విధించిన మేడ్చల్ న్యాయస్థానం**



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి మేడ్చల్ న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసిన 24 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మంగళవారం విచారణకు రాగా, అన్నింటినీ పరిష్కరించిన న్యాయస్థానం 17 మందికి జైలు శిక్షతో పాటు మొత్తం రూ.22,500 జరిమానా విధించింది.వివరాల ప్రకారం.. 11 మందికి రెండు రోజుల చొప్పున, నలుగురికి మూడు రోజుల చొప్పున, మరో ఇద్దరికి ఐదు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

విద్యార్థుల వికాసానికి ఆచరణాత్మక బోధనే ముఖ్యం

*** కేజీబీవీలో మౌలిక వసతులు కల్పిస్తాం**

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




ప్రజాస్ఫూర్తి, ఖైంసా :విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, నిత్యజీవిత అనుభవాలతో అనుసంధానం చేసుకొని నేర్చుకునేలా ఆచరణాత్మక బోధన అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.మంగళవారం కుంటాల మండలం కల్లూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వసతి గృహ ప్రాంగణంలో ప్రతిరోజూ మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని పూటలా నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం వందకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహంలోని నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.4.80 లక్షలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.డ్రైనేజీ నిర్మాణంతో పాటు అవసరమైన ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోతుల బెడద నివారణకు సోలార్ కంచె ఏర్పాటు చేస్తామని తెలిపారు.తరగతి గదుల్లో విద్యార్థుల అవసరాన్ని బట్టి ప్రాధాన్యత క్రమంలో బెంచీలు సమకూరుస్తామని పేర్కొన్నారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. వారి చదువు, విద్యా ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జీవశాస్త్రంలోని ఒక అంశాన్ని స్వయంగా బోధించి, విద్యార్థులను ప్రశ్నలు అడుగుతూ వారి అవగాహనను పరిశీలించారు. పాఠ్యాంశాలను నిత్యజీవితంలోని అంశాలతో అనుసంధానం చేసుకొని చదివితే విషయ పరిజ్ఞానం మరింత మెరుగుపడుతుందని విద్యార్థులకు సూచించారు. వివిధ రకాల కూరగాయలను తెప్పించి వాటి బరువును విద్యార్థులతో ముందుగా అంచనా వేయించారు. అనంతరం తూనిక యంత్రంతో బరువును కొలిపించి సరైన అంచనా వేసిన విద్యార్థులను అభినందించారు. వారికి పెన్నులను బహుమతులుగా అందించారు. నిత్యజీవితంలోని చిన్న చిన్న అంశాల నుంచి కూడా విజ్ఞానాన్ని పొందాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీఓ శోభన, ఎంఈఓ ముత్యం, సర్పంచ్ దశరథ్, సర్వే అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*** చిన్నకొండూరు, పెద్దకొండూరు, మసీదుగూడెం, గుండ్లబావి, జైకేసారం, పంతంగి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

*** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు, పెద్ద కొండూరు, మసీదు గూడెం, గుండ్ల బావి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. అదేవిధంగా శ్రీ హనుమాన్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని జైకేసారం, పంతంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబు, తహసిల్దార్ వీరబాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలని, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2,461లు, బి గ్రేడ్ రకానికి రూ.2,441లు పొందాలని సూచించారు. అదేవిధంగా సన్న రకానికి ప్రభుత్వం రూ.500లు బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శివారెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సర్పంచులు తీగుళ్ల చంద్రయ్య, గుండెబోయిన శిరీష ఇస్తారి యాదవ్, మర్రి వంశీధర్ రెడ్డి, నందగిరి వెంకటేష్, బోయ శ్రీలత సుందర్, సమ్మిరెడ్డి భారతమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, బోయ రామచంద్రం, ఉప సర్పంచ్ లు బోయ సదానందం, బోదాసు స్వాతి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, ఏపీఎం యాదయ్య, సీసీలు నర్సింహ్మ, విమల, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృధాను అరికట్టి.. నీటిని పొదుపుగా వాడుకోవాలి

*** ఎల్ నినో ప్రభావం - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు**

*** సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నీటి వృధాను పూర్తిగా అరికట్టి.. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగారం గ్రామంలో ఎల్ నినో ప్రభావం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నీటిని వృధా చేయొద్దని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం వినియోగం చేసుకోవాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చడంతో వర్షాలు లేవని, వేసవి మాదిరిగా వాతావరణం వేడిగా మారిందన్నారు. దీంతో నీటి వినియోగం, విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిందన్నారు. ప్రతి ఇంటిలో నీటి వృథాను అరికట్టాలని, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. పరిశుభ్రతతో పాటు, ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే నీటి ఎద్దడిని తట్టుకునేలా వనరు లను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలన్నారు. గాలి, నీరు, భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, భవిష్యత్ తరాలకు ఈ స్వచ్ఛ సంపదను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సత్యనారాయణ, ఏపీవో ఈశ్వరయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ విశాల్, సింగిల్ విండో డైరెక్టర్ మల్కాపురం సుగుణమ్మ, వార్డు సభ్యులు ప్రశాంత్, రాము, అమరావతి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



సేవ చేస్తున్న ఈఎల్ వి భాస్కర్ పై విషప్రచారం తగదు

: బీసీ బిడ్డ కాబట్టే చిన్న చూపా

*** బండమీది కిరణ్ కుమార్**

చౌటుప్పల్: విద్య.. వైద్యం.. ఉపాధి కల్పన లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు రకాల సేవలు చేస్తున్న ఈ ఎల్ వి భాస్కర్ పై విష ప్రచారం తగదని ఈ ఎల్ వి ఫౌండేషన్ ప్రతినిధి బండమీది కిరణ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ఈఎల్ వి ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ మీది కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా రాచకొండ చరిత్రను తెలపడం లక్ష్యంగా దసరా ఉత్సవాల వేడుకలు నిర్వహించారన్నారు. కానీ, కొంతమంది పనిగట్టుకొని విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు.పక్షవాతానికి గురైన 142మందిని సొంత ఖర్చులతో బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడ ఉచితంగా వైద్య పరీక్షలు చేయించి తిరిగి తమ గ్రామాలకు పంపిస్తున్నామని, ఇప్పటివరకు 52మంది పక్షవాతం నుంచి పూర్తిగా కోలుకున్నారన్నారు. సంస్థాన్ నారాయణపురం మోడల్ స్కూల్ కు, గట్టుప్పల్ లోని పాఠశాలకు రూ.60లక్షల విలువైన రెండు బస్సులను అందజేశారన్నారు. అల్లందేవిచెరువు గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో పాఠశాల నిర్మించారన్నారు. అదేవిధంగా విద్య, కోసం ఉపాధి కోసం యువతకు లాప్ టాప్ లు అందజేయడంతో పాటు పలువురి ఉపాధి కోసం ఆర్థికసాయం చేశారన్నారు. చేస్తున్న సేవలను స్వాగతించకుండా, చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బిడ్డ కాబట్టే చిన్నచూపు చూస్తున్నారా అని ప్రశ్నించారు. శివన్న గూడెం రిజర్వాయర్ త్వరగా పూర్తిచేయాలని, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ఎల్ వి భాస్కర్ ముందుకు వెళ్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో గుండె మహేష్, ఎలిజాల శ్రీను, పట్నం బాలకృష్ణ, ఓర్సు విజయ్, గంజి సురేష్, పందుల రవితేజ, రాసమల్ల ముత్యాలు, కంచర్ల ప్రేమ్ దాస్, శికిలమెట్ల హేమేందర్, వనం వీరస్వామి, మంచాల ప్రశాంత్, గంధమల్ల మురళి, వట్టికోట వంశీ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు కురుమ, బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు ధీల్లి మాధవ రెడ్డి, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్మాస్ పేట కృష్ణ, చిట్టంపల్లి సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్‌తో ఆత్మవిశ్వాసం



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలకు సంబంధించిన 'స్పోకెన్ ఇంగ్లీష్ రివ్యూ మీటింగ్ కమ్ కాంపిటీషన్స్'ను మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు.నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషా సంభాషణ నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఇంగ్లీష్‌లో ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడేలా ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో స్పోకెన్ ఇంగ్లీష్ బోధనను సమర్థవంతంగా అమలు చేస్తూ, విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఉన్న భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆంగ్ల భాషా సామర్థ్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వివిధ అంశాల్లో స్పోకెన్ ఇంగ్లీష్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మరింతగా రాణించాలని ప్రోత్సహించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.కార్యక్రమంలో ఆరోగ్య పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ అజయ్, స్కూల్ అసిస్టెంట్లు రఘునాథ్, బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వి బి జి రామ్ జి ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి :వీబీజీ రామ్ ఉపాధి హామీ పనిలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ పార్థసారధి రాయినిగూడెం గ్రామములో మొక్కల పర్యవేక్షణకు వచ్చి ఎల్ నీనో ప్రభావం గ్రామాలలో చాలా తీవ్రతంగా ఉందని ఉపాధి హామీల కూలీలకి చెప్పి వాటర్ స్టోరేజీ చేసుకోవటం చెప్పడం జరిగింది. సూర్యాపేటజిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ గుండు రామంజి గౌడ్ మాట్లాడుతూ గ్రామములో వాటర్ తీవ్రత ఏర్పడుతుందని ఆలోచనతో విలేజిలో ఊరికి ఊరకుంటా, పొలంలో ఫామ్ పాండ్, బోర్ వెల్స్ స్ట్రక్చర్స్ స్టోరేజ్ చేసుకోవడం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్ కార్యదర్శి సునీత ఉప సర్పంచి నాగరాజు మేటు శ్రీకాంత్ నియోజకవర్గ యూత్ నాయకుడు గుండు నరేష్ గుండు చిన్నమట్టయ్య మమత పద్మ నాగమణి గోపయ్య వెంకన్న సతీష్ హనుమంతు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి మహాసభకు తరలివెళ్లిన చిగురుమామిడి రేషన్ డీలర్లు

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చారిత్రాత్మక రాష్ట్రస్థాయి సమావేశానికి చిగురుమామిడి మండలానికి చెందిన రేషన్ డీలర్లు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.చరిత్రలోనే మొట్టమొదటిసారిగా బ్యాలెట్ పేపర్ ద్వారా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన నాయకోటి రాజు,నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఈ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. గజ్వేల్,ప్రజ్ఞాపూర్ లోని బింగి ఎల్లయ్య ఫంక్షన్ హాల్లో రాష్ట్రస్థాయి సమావేశంలో రేషన్ డీలర్ల చిరకాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో హామీ



ఇచ్చిన విధంగా ప్రతి రేషన్ డీలరుకు నెలకు రూ. 5వేల గౌరవ వేతనం,క్వింటాలుకు రూ.300చొప్పున కమిషన్ అందించే వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేశారు.ప్రభుత్వ వాగ్దానాల సాధనతోపాటు రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం వంటి ప్రధాన అంశాలపై భవిష్యత్ కార్యాచరణను ఈ వేదికపై రూపకల్పన చేయనున్నారు. కావున, చిగురుమామిడి మండల పరిధిలోని రేషన్ డీలర్లందరూ తమ హక్కుల సాధన కోసం,సమస్యల పరిష్కారం కోసం ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేసినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.తరలి వెళ్లిన వారిలో అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,కార్యదర్శి తాళ్లపల్లి సుజాత తిరుపతి,ఉపాధ్యక్షులు బోయిని చంద్రయ్య,కోశాధికారి మట్టేల కొమురయ్య,అందే పరశురాములు,ధోనపాటి రాజిరెడ్డి , బింగి సంపత్ , మండల కొమురయ్య,ముసపురి అశోక్,ఇట్టబోయిన రాజు,కాటం అనిల్,తదితరులు ఉన్నారు.

దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రపన్నె దుష్టశక్తులను తిప్పి కొట్టాలి

*** బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్**



ప్రజాస్ఫూర్తి,భైంసా : దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్, కాక్రోచ్ తో పాటు పలు పార్టీలు కుట్ర పన్నాయని, వీరి దుష్టపన్నాగాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని.బి. జే.ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.భైంసా లోని ఎస్. ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో బిజెపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ, విధ్వంసం చేసేందుకు రాహుల్ గాంధీ కుట్ర పన్నారని, విదేశాల ఫండింగ్ తో కాక్రోచ్ ల ఆగడాలు మీతిమీరి పోతున్నాయన్నారు.. ప్రతి పక్ష పార్టీ ల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.నవంబర్ 3 న నిర్మల్ జిల్లా కేంద్రం లో చేపట్టే జనసంకల్ప యాత్ర ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గం నుండి వేలాది మంది కార్యకర్తలు, నాయకులు తరలిరావాలన్నారు.

క్రీడలు విద్యార్థులలో మానసిక వికాసాన్ని పెంచుతాయి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:క్రీడలు విద్యార్థులలో శారీరక ధృడత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంచుతాయని ఎంఇవొ శ్రీనివాస్ గౌడ్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి హరికృష్ణ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ కాలేజీలో జిల్లాస్థాయి పిఎం శ్రీ స్కూల్స్ విద్యార్థులకు కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు పోటీల్లో 31 పాఠశాలల నుండి 530 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన ఆటస్థలంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వున్నారని, కాబట్టి విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొనాలని అన్నారు . పోటీలలో గెలుపొందిన టీములకు బహుమతులు మేమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కిరణ్ , డిసి ఇబి శ్రీనివాస్,గోలి పద్మ, ఆంధ్రయ్య, వీరన్న , వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ అవకాశం



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా: ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మహిళ ఆర్థిక చేయూత ఎంతో అవసరం. అందులో భాగంగా సంఘసేవకురాలు అంజలి నేతృత్వంలో మహిళలకు ప్రత్యేకంగా టైలరింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఖమ్మం ఘట్టయ్య సెంటర్లోని బోడెపుడి స్థూపం పక్కన టైలరింగ్ తో పాటు మహిళలకు ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలని వారికి శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆమె అన్నారు. ఈ టైలరింగ్ శిక్షణకు ఖమ్మం నగరంలో ఉన్న మహిళలు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు చావా లావణ్య 8520846888 ను సంప్రదించాలని కోరారు.

బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుని పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే



వలిగొండ, ప్రజాస్ఫూర్తి :వలిగొండ మండలం మొగిలిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొంది డిశ్చార్జ్ అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న భువనగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ,మాజీ శాసన మండలి సభ్యులు కర్నె ప్రభాకర్ మంగళవారంవారి నివాసానికి వెళ్లి బీమనబోయిన బిక్షపతి నీ పరామర్శించారు.ఈ సందర్భంగా బిక్షపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వారి వెంట శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సింగిల విండో మాజీ చైర్మన్ సురకంటి వెంకట రెడ్డి మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,వార్డు సభ్యులు మాజీ పాల సంఘం చైర్మన్ జక్క ఇంద్ర రెడ్డి,మచ్చ సునీత స్వామి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దసాని శేఖర్ రెడ్డి, మొగిలిపాక దుర్గయ్య,మచ్చ నవీన్, బీమనబోయిన మచ్చేందర్,మచ్చ సుధాకర్,మొగిలిపాక శామంత్,షేక్ అజిత్ పాల్గొన్నారు.

అండర్ ట్రయల్స్ కు అండగా న్యాయ సేవలు

*** సబ్ జైలును తనిఖీ చేసిన డీఎల్ఎస్ప కార్యదర్శి స్వాతి మురారి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ఆర్థిక ఇబ్బందులతో న్యాయవాదిని పెట్టుకోలేని ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి భరోసా ఇచ్చారు.మంగళవారం స్థానిక సబ్ జైలును ఆమె సందర్శించారు. జైలులోని అన్ని బ్యారక్ లను క్షుణ్ణంగా పరిశీలించి, ఖైదీల యోగక్షేమాలను, వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా విచారణఖైదీలతో నేరుగా మాట్లాడి,వారి కేసుల వివరాలను ఆరా తీశారు.కోర్టులో వాదించేందుకు న్యాయవాదులు ఉన్నారా లేదా అని ప్రశ్నించారు.ఆర్థిక స్థోమత లేని వారికి న్యాయ సేవాధికార సంస్థల చట్టం 1987 లోని సెక్షన్ 12(జి) ప్రకారం డీఎల్ఎస్ఏ తరపున ఉచిత న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్) అందిస్తామని తెలిపారు.అనంతరం జైలర్ తో మాట్లాడిన ఆమె అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ పరిశీలనకు పంపాల్సిన ఖైదీల వివరాలపై ఆరా తీశారు.వృద్ధులు, రాజీ పడదగిన కేసులు ఉన్నవారు, కోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ పూచీకత్తు (ష్యూరిటీలు) సమర్పించలేక జైలులోనే ఉండిపోయిన విచారణ ఖైదీల జాబితాను వెంటనే కమిటీ దృష్టికి తీసుకురావాలని జైలర్ మల్లెల శ్రీనివాస్ ను ఆదేశించారు. అర్హులైన వారికి చట్టపరమైన ఊరట కల్పించాలని సూచించారు.

తెలంగాణ యుటిఎఫ్ గరిడేపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక







గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ గరిడేపల్లి మండల నూతన కమిటీని మండల మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా బి నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శిగా జి వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా బి నవన్ కుమార్ మహిళా ఉపాధ్యక్షులుగా టి రేణుక కోశాధికారిగా సిహెచ్ సైదులు వీరితోపాటు వివిధ బాధ్యతల కు ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ జిల్లా కార్యదర్శి కే బాల సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకాగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య పరిశీలకులుగా వ్యవహరించారు. గరిడేపల్లి మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఆర్ రవీందర్ ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఈఎల్వి భాస్కర్ పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదు

: పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సామాజిక వేత్త, ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్వి భాస్కర్ పై నిరాధారమైన అసత్య ప్రచారాలు చేయడం సరికాదని పుట్టపాక గ్రామ ఉపసర్పంచ్ బండమీది కిరణ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ఈ ఎల్ వి ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండమీది కిరణ్ కుమార్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న భాస్కర్ పై కొంతమంది కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థులకు ఆర్థికంగా బాసటకు నిలుస్తూ అండగా ఉంటున్నారన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతుంటే, వారిని ఆదుకొని వైద్య శిబిరాలు నిర్వహించి, ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన సేవపరుడని కొనియాడారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ తో బాధపడుతున్న ప్రజలను పట్టించుకోకుండా, నియోజకవర్గం నుంచి జిల్లాస్థాయి పెద్ద నాయకులు ఉన్నా కూడా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఎల్ వి భాస్కర్ త్వరలో నల్లగొండ జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి శివన్నగూడెం రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా, ఫ్లోరోసిస్ సమస్య నుంచి విముక్తి చేయడానికి త్వరలో ఆందోళన బాట పట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మంచి ఉద్దేశంతో తాను సంపాదించిన సంపదలో 50శాతం ఫౌండేషన్ కోసం ఇస్తూ వీలునామా రాసి ఇచ్చిన గొప్ప వ్యక్తిపై ఆరోపణలు మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గుజ్జు ఉప సర్పంచ్ ఎలిజాల శ్రీను,ఫౌండేషన్ సభ్యులు పట్నం బాలకృష్ణ, ఓర్సు విజయ్, గండి సునీల్, పందుల రవితేజ, రాసమల్ల ముత్యాలు, కంచర్ల ప్రేమ్ దాస్, సికిమెట్ల హేమేందర్, వీరస్వామి, ప్రశాంత్, మురళి, వంశీ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

దేవుల్ నాయక్ తాండలో పోలీస్ లైబ్రరీ



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : మారుమూల గ్రామాల యువతకు విద్యా, ఉపాధి అవకాశాలను చేరువ చేయడంతో పాటు, వారిని ప్రభుత్వ ఉద్యోగాల సాధన దిశగా ప్రోత్సహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా దేవుల్ నాయక్ తండాలో మూడవ లైబ్రరీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. దాదాపు 500 పుస్తకాలతో ఏర్పాటు చేసిన ఈ లైబ్రరీ చుట్టుపక్కల ఆరు గ్రామాలకు చెందిన సుమారు 1,000 మంది యువతకు ఉపయోగపడనుంది. దేవుల్ నాయక్ తండా, పూల్ సింగ్ నాయక్ తండా, ప్రార్డీ బి, పార్డ్ కె, సంపత్ నాయక్ తండాతో పాటు పరిసర గ్రామాల యువతకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు, జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఈ లైబ్రరీ ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లోని యువతకు చదువుకునే అవకాశాలను వారి గ్రామాల్లోనే అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సరైన మార్గదర్శకత్వం, చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తే గ్రామీణ యువత కూడా ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి సారించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు, గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించడం, వారిని నేరాల వైపు వెళ్లకుండా సరైన మార్గంలో నడిపించడం, సమాజ అభివృద్ధిలో భాగస్వాములను చేయడం కూడా కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగమని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో లోకారి,చించుఘాట్ లలో లైబ్రరీలను ఏర్పాటు చేయగా ఇది మూడవ లైబ్రరీ కావడం విశేషం.జిల్లాలోని మారుమూల గ్రామాల యువతకు మరిన్ని విద్యా అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో కూడా లైబ్రరీలను ఏర్పాటు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. యువత అభ్యున్నతికి,ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలను అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ వి. పురుషోత్తం, సర్పంచ్ జాదవ్ బాబు సింగ్, నాయక్ రామ్ కిషన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కోలాటం చీరల పంపిణీ



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వీరం రెడ్డి శంభిరెడ్డి ఆధ్వర్యంలో, దసరా పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలకు పండుగ కానుకగా కోలాటం చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహిళల ముఖాల్లో ఆనందం నింపుతూ, దసరా పండుగ వేళ ఆడపడుచులకు చీరలను కానుకగా అందించిన మాజీ సర్పంచ్ శంభిరెడ్డి సేవా కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని ఏఎంఓ , సెక్టోరియల్ అధికారి హరి కృష్ణ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలభవన్ లో ఆయన ఆధ్వర్యంలో ఆర్ట్, డాన్స్, మ్యూజిక్, క్రాఫ్ట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 31 టీమ్‌ల నుంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, నాగరాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



జనగామ, ప్రజాస్ఫూర్తి : భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించు కుని అక్టోబర్ 31న జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేశ్ ఒక ప్ర కటన ద్వారా తెలిపారు. ఆయన ఆధ్వ ర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సేవాదళ్ ఇన్ చార్జి మంకాల దాస్ మాట్లాడుతూ ఇం దిరా గాంధీ దేశభక్తి, ధైర్యం, ప్రజాసేవ స్ఫూర్తి చిరస్మరణీయ మని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు అండగా నిలవాలని, ప్రజాసేవ కార్యక్రమాల్లో చురుకు గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ సేవాదళ్ నాయకులు సుంకరి శ్రీని వాస్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఆదినారాయణ,గూగుల్ కిషన్ నాయక్,కటకం ఉదయ్ కుమార్, మంతెన కిష్టయ్య, భైరపాక యాదగిరి, దండి ఐలయ్య, తాండ్ర కమలాకర్ తదిత రులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు రెండు రోజులు సెలవు

*** అక్టోబర్ 28, 29 తేదీల్లో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు బంద్.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో ని మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉ త్పత్తుల నిల్వలు భారీగా పేరుకుపోవ డం, 50 వేల బస్తాల సామర్థ్యం నిండి పోవడం,అన్‌లోడింగ్‌కు స్థలం లేకపోవ డంతో అక్టోబర్ 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు సెలవు ప్రకటించినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి తెలిపారు. ఇప్పటికే మార్కెట్ యార్డు లో స్థలం లేక బయట సుమారు 10 వే ల బస్తాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. రైతులు, సంబంధిత వ్యాపారు లు ఈ విషయాన్ని గమనించి సహకరిం చాలని ఆయన కోరారు.

కూసుమంచి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పరిశీంచారు. సీసీటీఎన్ఎస్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని, కేసుల దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు

పోలీసుల అమరవీరుల యాదిలో బైక్ ర్యాలీ



ప్రజాస్ఫూర్తి,భైంసా:పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన కేంద్రమైన ముధోల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీనిర్వహించారు. భైంసా ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ హాజరుఅయ్యరు. ఈ ర్యాలీలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ ర్యాలీ ఆయా విధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర సీఐ దీపక్, ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్, లోకేశ్వరం ఎస్ఐ ప్రదీప్, నాయకులు ఎజాజోద్దిన్, కోరి పోతన్నతో పాటు యువకులు, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ధర్మారం చౌరస్తా నుంచి మొదలు పెట్టి ప్రధాన రహదారి మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఎస్సై, పోలీసు సిబ్బంది, ప్రజలు ప్రజాప్రతినిధులు, నాయకులు కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది

*** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. కొరికిశాల, బద్దంపల్లి, ఇప్పలపల్లి, పర్లపల్లి, పెద్దకోమటిపల్లి, అంకుశాపూర్, మేదరమెట్ల, ఇసిపేట గ్రామాలతో పాటు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ, మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనాలు స్థానిక పరిపాలనకు, అంగన్వాడీ భవనాలు చిన్నారులకు మెరుగైన సేవలందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళా సమైక్య భవనాలు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడతాయన్నారు.మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని పదవికి గౌరవం ఇవ్వాలి

*** ఖర్గే వ్యాఖ్యలపై మహబూబాబాద్ లో బీజేపీ నిరసన ర్యాలీ**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మహబూబాబాద్ పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి పదవికి తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రాజకీయాల్లో సిద్ధాంతపరమైన విభేదాలు సహజమే అయినప్పటికీ, విమర్శలు చేసేటప్పుడు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా, బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని సూచించారు. భారతమాత ముద్దుబిడ్డగా,ప్రజల అభిమానాన్ని పొందుతున్న ప్రధానిపై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ చర్చకు దారితీస్తాయని, ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను తెలియజేస్తారని పేర్కొన్నారు. దేశ గౌరవాన్ని, ప్రధానమంత్రి పదవి గౌరవాన్ని కాపాడే విషయంలో తమ నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మదన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరావు, శ్యామ్ సుందర్ శర్మ, మహేష్,శ్యామ్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

*** సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో కొనసాగుతున్న దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు గత 20 ఏళ్లుగా వైద్యారోగ్య శాఖలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, వారిని క్రమబద్ధీకరించాలని కోరారు.వచ్చే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యను ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. దేశంలోని ఏడు రాష్ట్రాల్లో ఉద్యోగులను క్రమబద్ధీకరించిన తరహాలోనే తెలంగాణలోనూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌యాదవ్,ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షుడు ఆకుల సంతోష్ కుమార్‌తో పాటు పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లు తమ హక్కును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

*** 'ఓటు బచావో–దేశ్ బచావో' కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల పిలుపు**



జయశంకర్ భూపాలపల్లి,(ప్రజాస్ఫూర్తి): ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు, ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ మూడో దశలో భాగంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'ఓటు బచావో-దేశ్ బచావో' అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ఓటర్లు తమ హక్కును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారి పేర్ల నమోదుతోపాటు తప్పుల సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు,జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ

*** జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ:నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉమీద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో టీజీపాఆధ్వర్యంలో రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖకు ప్రజలే ప్రధానమని, సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి బాధితుడికి భరోసా కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భావోద్వేగ నియంత్రణ, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పోలీస్ విధుల్లో ఎంతో కీలకమని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో ఆచరణలో పెట్టి, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది కేవలం చట్టాన్ని అమలు చేసే సిబ్బందిగానే కాకుండా,ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే నాయకులుగా, బాధితుల్లో ధైర్యాన్ని నింపే వ్యక్తులుగా ఎదగాలని ఎస్పీ ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో సున్నితత్వంతో స్పందిస్తూ, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను మహిళా పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణకే పరిమితం చేయకుండా, తమ తమ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఇతర సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సూచించారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు బాధితులతో సానుభూతితో వ్యవహరించే విధానాలను సహచర సిబ్బందితో పంచుకోవాలని, తద్వారా పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి బాధితుడికి మెరుగైన సేవలు అందిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, టీజీపా డిఎస్పీ శ్రీనివాస రావు,ఉమీద్ ఎన్.జి.ఓ సభ్యులు రహమత్ ఉన్నిసా, నందిని, కౌశిక శర్మ, హనిత, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల,ఏ.ఎచ్.టి.యు ఎస్.ఐ అంజలి, తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనకు 'స్వేచ్ఛా రథం'

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించేందుకు చేపట్టిన రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా 'స్వేచ్ఛా రథం'ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ బాధితులకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080 69434343 నంబర్‌పై ప్రజలు, కార్మికులకు అవగాహన కల్పించడమే ఈ ప్రచార ప్రధాన ఉద్దేశమని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే స్వేచ్ఛా రథం ద్వారా వెట్టిచాకిరీ బాధితులను గుర్తించి, వారికి విముక్తి కల్పించడం తోపాటు తక్షణ పునరావాసం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, డీఎంహెచ్ఓ వాణిశ్రీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

*** జిల్లా అటవీ శాఖ అధికారి కె. దామోదర్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అటవీ శాఖ అధికారి కె. దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ జీఎంఆర్ టౌన్‌షిప్‌లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధితో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను కాపాడుకోవాలని సూచించారు. చెట్ల పెంపకంతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతోపాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు రుద్రంగి కాళిదాస్, ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, చైర్మన్ రామ్ కుమార్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఉప్పల నాగయ్య, నజీర్ బాషా, టౌన్‌షిప్ అధ్యక్షుడు రామలింగారెడ్డి, జీఎంఆర్ టౌన్‌షిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జమాలే బహార్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:భువనగిరి పట్టణంలో మంగళవారంఉర్సు ఉత్సవ కమిటీ అలాగే 8వ వార్డు కౌన్సిలర్ తహెరా షేక్ మజర్ పాషా (బబ్లు) ఆహ్వానం మేరకు జమాలే బహార్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధితో పాటు మత సామరస్యం, సోదరభావ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో మెలుగుతూ, శాంతియుత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , కౌన్సిలర్లు, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల హక్కుల సాధనకై శాంతియుత ర్యాలీ

: కలెక్టరేట్ ఎదుట ధర్నా



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ:రేషన్ డీలర్ల హక్కుల సాధనకై మంగళవారం రేషన్ డీలర్ అసోసియేషన్ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో ఎన్జీ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి, ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం ఇవ్వాలని ప్రతి క్వింటాలకు 300 రూపాయల కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఫుడ్ సెక్యూరిటీ చట్టం ప్రకారం రేషన్ షాప్ ల వద్దకు సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలనే నిబంధనలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సిస్టం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో అమలవుతుందన్నారు అలాగే గోదాము నుండి వచ్చే ప్రతి బస్తాను తూకంతో ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల కార్యవర్గ సభ్యులు కోటగిరి సూర్యనారాయణ, వేణుగోపాలరావు, పగిళ్ల వెంకటేశ్వర్లు, కొర్ర శంకర్ నాయక్,సత్తిరెడ్డి వివిధ మండలాల నుండి వచ్చిన డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆస్తి పంపకాల వివాదం.. తమ్ముడు,

వదినపై అన్న, మేనల్లుడి దాడి

*** ఇనుప రాడ్‌తో దాడి.. గాయపడిన దంపతులు.**



జనగామ,ప్రజాస్ఫూర్తి : ఆస్తి పంపకాల వివాదం కుటుంబంలో ఘర్షణకు దారి తీసింది. ఆస్తిలో వాటా అడిగినందుకు తమ్ముడు, వదినపై అన్న, మేనల్లుడు ఇనుప రాడ్‌తో దాడి చేసిన ఘటన జి ల్లా కేంద్రంలోని గిర్నిగడ్డలో చోటుచేసు కుంది. బాధితుడు నూరుద్దీన్ (35) తె లిపిన వివరాల ప్రకారం.. తమ తండ్రికి చెందిన ఆస్తిలో వాటా అడగడంతో అ న్న జలాల్,మేనల్లుడు గౌస్ కలిసి తమ పై ఇనుప రాడ్‌తో దాడి చేశారని ఆరో పించారు. ఈ ఘటనలో తనతో పాటు తన భార్య తలకు గాయాలై రక్తస్రావ మైందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయ పడిన దంపతులు చికిత్స నిమిత్తం స్థా నిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. ఘట నపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తె లిపారు. తమపై దాడికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకుని న్యాయం చేయా లని బాధిత దంపతులు కోరుతున్నా రు.

తుఫాను హెచ్చరిక.. జనగామ యంత్రాంగం అప్రమత్తం!

*** అధికారుల సెలవులు రద్దు.. 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



జనగామ,ప్రజాస్ఫూర్తి : బంగాళాఖాతం లో ఏర్పడిన 'అర్ణబ్' తుఫాను ప్రభావం తో జిల్లాకు అక్టోబర్ 28, 29 తేదీల్లో ఎల్లో అలర్ట్ జారీ అయిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించా రు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ అందు బాటులో ఉంటుందని, అత్యవసర సహాయం కోసం 087161077 నంబ ర్‌కు సంప్రదించాలని తెలిపారు. అక్టోబ ర్ 27 నుంచి 31 వరకు సంబంధిత శా ఖల అధికారుల సెలవులు రద్దు చేశా మని, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు. చెరువులు, కాజ్‌వేలు, వంతెనల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయాలు నివారించేందుకు చర్య లు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వలను వర్షం నుంచి రక్షించాలని, ఆసుపత్రుల్లో మం దులు,అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచా లని సూచించారు. వాగులు, కాలువలు దాటకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, శిథిలావస్థలోని పాఠశాలల్లో తరగతులు నిర్వహించరాదని తెలి పారు. తుఫాను నేపథ్యంలో అన్ని శాఖ లు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించాలని కలెక్టర్ ఆదేశించారు.

నేర నియంత్రణలో రాజీ లేదు

*** నెల్లికుదురు ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



ప్రజాస్ఫూర్తి, మహబూబాబాద్:మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా.శబరీష్,ఐపీఎస్ స్పష్టం చేశారు.మంగళవారం నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, సీసీటీఎన్ఎస్ ద్వారా అందిస్తున్న ఆన్ లైన్ సేవలను,రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్ ఎస్ఐ కరుణాకర్ తో మాట్లాడి విధుల నిర్వహణ,నేర నియంత్రణ చర్యలపై ఆరా తీశారు.అనంతరం సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ ప్రతి పోలీసు తన విధిని బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. గ్రామాలను నిత్యం సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సేవలను మరింత పారదర్శకంగా అందించాలన్నారు.ముఖ్యంగా గంజాయి,గుడుంబా అక్రమ రవాణా,విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాత నేరస్థులు,రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని నింపాలని స్పష్టం చేశారు.

ఎట్టకేలకు కొనరావుపేట శివారులో భూముల రీ సర్వే ప్రారంభం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమం ఎట్టకేలకు కొనరావుపేట శివారులోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రారంభమైంది. కొత్తపల్లి మండలంలోని ఐదు గ్రామాలను రీ సర్వేకు ఎంపిక చేయగా, అందులో భాగంగా కొనరావుపేట శివారులో అధికారులు సర్వే పనులు చేపట్టారు.గ్రామ సర్పంచ్ జవ్వాజి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), జీపీఓ పాల్గొని రీ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూముల సర్వే సక్రమంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. భూములకు సంబంధించిన వివరాలను అందించి రీ సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ప్రజల ఓటు హక్కును దెబ్బతీస్తోంది

*** ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి,ప్రజాస్ఫూర్తి: ఏఐసీసీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధ్యక్షతన భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన "ఓట్ బచావో - దేశ్ బచావో " కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు శ్రీరాం భూపాల్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల నమోదు కార్యక్రమం కాదని, ఓట్ల తొలగింపునకు ఉద్దేశించిన కార్యక్రమమని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాట్లాడుతూఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ప్రజల ఓటు హక్కును దెబ్బతీస్తోందని విమర్శించారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ ఆయన ఆరోపించారు. ఇప్పటికే నమోదైన ఓట్లను తొలగించి, మళ్లీ ఓటు నమోదు చేసుకోవాలనే ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టిందని పేర్కొన్నారు. కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఓటు చోరీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందని తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందనిస్పష్టం చేశారు.ఈనేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న "ఓట్ బచావో - దేశ్ బచావో" ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మున్సిపల్ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*** పీఏసీ సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



ప్రజాస్ఫూర్తి,ఖైంసా:నవంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న "ఓట్ బచావో - దేశ్ బచావో" జాతీయ ర్యాలీని విజయవంతం చేసే లక్ష్యంతో మంగళవారం నిర్మల్‌లోని మారుతి ఇన్ హోటల్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి, అబ్జర్వర్ సి.డి. మేయప్పన్, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావు హాజరయ్యారు. నవంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులను తరలించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న "ఓట్ బచావో - దేశ్ బచావో" జాతీయ ర్యాలీని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీహరి రావు, ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణరావు పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు వద్దు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

– జూలై వరకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

– భూగర్భ జలాల పరిరక్షణ, నీటి పొదుపుపై అవగాహన కల్పించాలి



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వానాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని, రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎల్‌నినో పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత, వ్యవసాయం, తాగునీటి సరఫరా, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని పరిస్థితులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులు, మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూడాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నీటి సరఫరాను నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలమట్టాలు సుమారు 3.5 మీటర్లు తగ్గినట్లు వివరించారు. భూగర్భ జలాలు మరింత తగ్గకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వనరుల వినియోగంపై పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. వానాకాలం పంటల సాగులో భాగంగా జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా మంగళవారం పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై, పోలీస్ స్టేషన్ నిర్వాహణపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ కార్యాలయాల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే పనిముట్లపై, సాంకేతిక పరిజ్ఞానంపై, అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై విద్యార్థులకు సవివరంగా జిల్లా ఎస్పీ వివరించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎందుకు ఈ దినోత్సవాన్ని చేసుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. పోలీసులంటే భయం కాకుండా గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆపద సమయంలోనైనా పోలీసులను సంప్రదించి పోలీసు సహాయాన్ని పొందాలని తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణకై భద్రతకై 24 గంటల సేవలందిస్తు ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో కమ్యూనికేషన్ వ్యవస్థ పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పోలీస్ స్టేషన్ నిర్వహణపై పోలీసుల విధులపై చక్కటి అంశాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, నాగనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*** ఏడుగురి పట్టివేత.. నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం**



జయశంకర్ భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):ఘణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెల్పూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేశారు. సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.7,690 నగదు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘణపురం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. ఈ వ్యవహారంలో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో తెలంగాణ రక్షణ సేన (టీ.ఆర్.ఎస్) ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశీలకులు సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని , ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని , ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతోపాటు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతూ తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనిత చౌదరి , సోడియం వెంకట్ , వాసం రామకృష్ణ దొర , గణేష్, మహిళా నాయకులు గాయత్రి , సురేష్, సీతా తదితరులు పాల్గొన్నారు .

కాలువలో పడి వ్యక్తి మృతి



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జన్నారం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని రెండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రాజలింగు (70) రోజు ఉదయం వాకింగ్ కి వెళ్తుంటాడని, రోజు మాదిరిగానే మంగళవారం రోజున సమయం అందజ ఉదయం 4:30 గంటలకు వాకింగ్ వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి సమయం దాదాపు ఉదయం 6 గంటల వరకు తిరిగి ఇంటికి రానందున కుటుంబ సభ్యులు ఆయన గురించి వెతుకుచుండగా ఇంటికి కొద్ది దూరంలో ఉన్న ఎస్ హెచ్ నంబర్ 24 రోడ్డు వద్ద గల కడెం కెనాల్ 13వ డిస్ట్రిబ్యూటర్ పై ఉన్న కల్వర్టు కాలువ నీటిలో పడి అపస్మారక స్థితిలో ఉండగా రాజలింగం కుమారుడు కాలువలోకి దిగి చూడగా తనతండ్రి కుడి చెవి ప్రక్కన బలమైన గాయం తగిలి రక్తం కాడుతుండడంతో ప్రాణం ఉన్నదని అనుకొని ఆసుపత్రికి తీసుకు వెళ్తామని కాలువలో నుండి బయటకి తీసి చూడగా అప్పటికే మృతిచెందాడు. ఉదయం పూట వాకింగ్ కి వెళ్ళి కెనాల్ కల్వర్టుపై కూర్చుండి ప్రమాదవశాత్తు కెనాల్ లో పడి కుడిచేవి ప్రక్కన బలమైన రక్త గాయమై నీట మునిగి మరణించినాడనీ మృతుడి కుమారుడు పిర్యాదు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తండాలో పోలీసుల తనిఖీలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ పట్టణంలోని భవానీనగర్ తండాలో టౌన్ పోలీసులు మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణ,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. సిబ్బందితో కలిసి ఇళ్లు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల వివరాలను పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని 20 వాహనాలను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా టౌన్ సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్డన్ సెర్చ్ లో ఎస్ఐలు ఉమా,అంజమ్మ,సూరయ్య,ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అత్యంత పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలి

*** 3 వేల నిరుపేద కుటుంబాలను గుర్తించాం.. వారికి ఉపాధి కల్పించాలి**

*** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా , ప్రజా స్ఫూర్తి: జిల్లాలో అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి, వారి జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధికారులకు సూచించారు. తెలంగాణ సమగ్ర జీవనోపాధుల కార్యక్రమం (టీజీఐఎల్పీ), వీబీజీ రామ్‌జీ పథకాల అమలుపై మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.కలెక్టర్ కె. హరిత,ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి బాలమణి తదితరులతో కలిసి పథకాల అమలుపై చర్చించారు.

3 వేల కుటుంబాల గుర్తింపు...

తెలంగాణ సమగ్ర జీవనోపాధుల కార్యక్రమం కింద జిల్లాలోని 3 వేల అత్యంత పేద కుటుంబాలను గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు. వీరి ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని తిర్యాణి, లింగాపూర్ మండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనాలు అందించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఉపాధి హామీ పనులు విస్తృతం చేయాలి

వీబీజీ రామ్‌జీ పథకం కింద అర్హులైన కుటుంబాలకు 125 రోజుల పాటు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలో 1,22,633 జాబ్ కార్డులు ఉన్నాయని, ఈ పథకం ద్వారా 375 రకాల పనులు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సమాఖ్య భవనాలు, గిడ్డంగుల నిర్మాణాలను చేపట్టవచ్చున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కూలీలకు విస్తృతంగా ఉపాధి లభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం...

జలసిరి పథకం ద్వారా పంట కుంటలు, ఊట కుంటలు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించాలని కమిషనర్ సూచించారు. వీటి ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యమివ్వాలని, వీబీజీ రామ్‌జీ పథకం కింద పెద్ద సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

పకడ్బందీగా అమలు చేస్తాం...

కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ జిల్లాలో టీజీఐఎల్పీ, వీబీజీ రామ్‌జీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అర్హులైన కూలీలకు పెద్దఎత్తున పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనంతరం కమిషనర్ దివ్య దేవరాజన్‌ను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, టీజీఐఎల్పీ ప్రాజెక్టు అధికారులు, శిక్షకులు పాల్గొన్నారు.

ఈనెల 29 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సకాలంలో అందరూ హాజరు కావాలి

*** ఎంపీడీవో ఉమర్ షరీఫ్**



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీ (గురువారం) రోజున నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ సోమవారం రోజున నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈనెల 29 గురువారం రోజున మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 1130 గంటలకు సమావేశం ప్రారంభించడం జరుగుతుందని, ఈ సమావేశంలో ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పలు కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు, శాఖలకు సంబంధించిన సర్పంచులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

ఖో ఖోలో ఆసిఫాబాద్ అమ్మాయిల సత్తా

*** రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టుకు ప్రథమ స్థానం**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ,ప్రజాస్ఫూర్తి:రాష్ట్ర స్థాయి ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు విజేతగా నిలవడంలో ఆసిఫాబాద్ క్రీడాకారిణులు కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల ఖో ఖో ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానాన్నికైవసం చేసుకుంది. ఈ జట్టులో ఆసిఫాబాద్‌లోని తెలంగాణ సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన 10 మంది విద్యార్థినులు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటారు.

విజేతలకు కలెక్టర్ అభినందనలు...

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో మంగళవారం విజేత క్రీడాకారిణులను జిల్లా కలెక్టర్ కె.హరిత సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖేలో ఇండియా పోటీలకు క్రీడా పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంపిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు.

*** క్రమశిక్షణతో మరిన్ని విజయాలు సాధించాలి**

క్రీడల్లో విద్యార్థినులు సాధిస్తున్న విజయాలు పాఠశాలకు గర్వకారణమని కలెక్టర్ అన్నారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, కోచ్‌ల మార్గదర్శకత్వంతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాబోయే పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పతకం సాధించాలని సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు



*** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

*** భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు**

*** భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి**

సంగారెడ్డి, ప్రజాస్ఫూర్తి : రెవెన్యూ ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజల ముఖ్యంగా రైతుల సమస్యలు తీరుతాయని ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయి ఫలితాలు కనిపించలేదని భవిష్యత్తులో మార్పురాకపోతే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు.మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మంత్రులు దామోదర రాజనర్సింహా, వివేక్ వెంకటస్వామిలతో కలిసి మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందన్నారు. భూ సర్వే నిర్వహణకు సంబంధించి పలువురు తహసీల్దార్లు, సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం ఎన్ని గ్రామాలను కేటాయించారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది, ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు, రోజుకు ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేస్తున్నారు, సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై ఆరా తీశారు.సర్వే సమయంలో సంబంధిత రైతుకు తన భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని పేర్కొన్నారు. తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందని, రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమయ్యే వరకు విడతలవారీగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై నిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

*** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం**

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు వేగవంతంగా, పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో నెలకొన్న భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు మంత్రి పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను స్వీకరించారు.ఈ సమావేశంలో సిసిఎల్ఎ కమీషనర్ లోకేష్ కుమార్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్,ఎంపీ రఘునందన్ రావు, సురేశ్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి ,సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, హైమావతి, ప్రతిమా సింగ్‌లతో పాటు అదనపు కలెక్టర్లు,సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలం ఇవ్వాలి!

*** హెల్త్ కార్డు ఇవ్వకపోవడంతో రోడ్డున పడుతున్న జర్నలిస్టు కుటుంబాలు**

*** మంత్రి పొంగులేటికి టియుడబ్ల్యూజే ఐజేయు వినతి**

*** సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి**



సంగారెడ్డి, ప్రజాస్ఫూర్తి : సంగారెడ్డి జిల్లాలో ఉన్న అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇంటి స్థలాలను మంజూరు చేయాలని రాష్ట్ర రెవిన్యూ ,హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని టియుడబ్ల్యూజే ఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ కోరింది. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్తు లో మంగళవారం మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం టియుడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో సంఘ నేతలు మంత్రికి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నదని, ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని ఈ సందర్భంగా బండారు యాదగిరి పేర్కొన్నారు. తక్షణమే అర్హులైన వారి జాబితాన్ని సేకరించి,ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా నగదు రహిత వైద్య సేవలను జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల..పేద జర్నలిస్టులు, వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ,హెల్త్ కార్డును ఇవ్వక పోవడం సమంజసం కాదని అన్నారు. దీనివల్ల జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బండారు యాదగిరి వివరించారు. ఇంకా అనేకమంది అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందలేదని వారికి కూడా అక్రిడేషన్ కార్డులను అందించాలని మంత్రికి మూడో డిమాండ్ గా విన్నవించారు. దీంతో మంత్రి వెంటనే స్పందించారు. హైదరాబాద్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను త్వరలో ఇవ్వబోతున్నామని చెప్పారు. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లాలో అర్హులందరికీ ఇంటి స్థలాలను కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో నిశ్చింతగా ఉండాలని మంత్రి పొంగులేటి తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రి రాజనర్సింహా కూడా సానుకూలంగా స్పందించారు. సంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సమస్యలను మంత్రి పొంగిలేటికి సంక్షిప్తంగా వివరించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కూడా వేదికపై ఉన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు నాయకులు రాజు నాయక్, హెచ్ఎంటీవీ శ్రీనివాస్, బాలయ్య, శ్రీకాంత్, ఫోటో జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో బైక్ ర్యాలీ

*** అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రజల్లో అవగాహన**



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని గరిడేపల్లిపోలీస్ స్టేషన్ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.విధి నిర్వహణలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడం, వారి త్యాగాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ భూముల ఆక్రమణలను సహించేది లేదు

*** కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా :జిల్లాలో నీటిపారుదల శాఖకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మంగళవారం పట్టణంలోని ధర్మసాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ (పూర్తి నీటిమట్టం) పరిధిలో ఆక్రమణలను కలెక్టర్ పరిశీలించారు. చెరువుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, మ్యాపులను పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసేందుకు చేపట్టిన నిర్మాణాలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ధర్మసాగర్ చెరువు వద్ద అనధికారికంగా నిర్మించిన లేఅవుట్ ఫెన్సింగ్ గోడను అధికారులు కూల్చివేశారు. వెంచర్ నిర్మాణ పనులకు వినియోగిస్తున్న యంత్రాలు, సామగ్రి, ఇసుక తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని నీటిపారుదల శాఖ భూములు, చెరువుల పరిధిలో ఆక్రమణలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆక్రమణలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహశీల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 28వ తేదీన టేకు కలప బహిరంగ వేలం



ప్రజాస్ఫూర్తి, జన్నారం:జన్నారం డివిజన్లో ఉన్న ప్రభుత్వ కడప డిపోలో ఈనెల 28వ తేదీ (బుధవారం) రోజున టేకు కలప బహిరంగ వేలం వేయనున్నట్లు స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 23వ తేదీ న నిర్వహించవలసిన బహిరంగ వేలంపాటను కొన్ని అనివార్య కారణాలవలన ఈనెల 23వ తేదీ (బుధవారం) నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. మన ప్రాంతానికి చెందిన నాణ్యమైన టేకు కలపను తక్కువ ధరలో కొనుగోలు చేసుకునే సువర్ణ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు, ఫర్నిచర్ తయారీ, నిర్మాణ పనులు, కలప ఆధారిత పరిశ్రమల కోసం, కొనుగోలు చేయాలనుకునే కొనుగోలుదారులు, వ్యాపారస్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

MOVIE TIME

డబ్బులు నష్టపోవాలని అనుకోవడం లేదు

నయనతార రూట్‌ను కీర్తి సురేష్ ఫాలో కాబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. దక్షిణాదిలో అగ్ర నాయికగా కొనసాగుతోన్న ఈ కోలీవుడ్ సొగసరి త్వరలోనే నిర్మాతగా అరంగేట్రం చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై అక్క వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో కీర్తి సురేష్ క్లారిటీ ఇచ్చింది. డబ్బులు నష్టపోవాలని అనుకోవడం లేదంటూ చెప్పింది. ఓ సినిమా చేసి లాస్ అయిన తట్టుకోగల స్థోమత, శక్తి వచ్చిన తర్వాతే ప్రొడక్షన్ గురించి ఆలోచిస్తానని పేర్కొంది. అప్పటివరకు నిర్మాతగా మారాలనే ఆలోచనను మనసులోకి రానివ్వనని స్పష్టం చేసింది. దర్శకురాలిగా మారే ఆలోచనలో ఉన్న కీర్తి సురేష్ అందుకోసం సొంతంగా కథలు కూడా రాస్తున్నట్లు తెలిపింది.

ఓటీటీలో చిరంజీవి టాక్ షో

మెగాస్టార్ చిరంజీవి ఓటీటీ కోసం ఓ టాక్ షో చేయబోతున్నారు. ఆయన హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ షోకు మెగావెర్స్ అనే పేరును ఖరారు చేశారు. డిసెంబర్ నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సెలిబ్రిటీ టాక్ షోలో ఫస్ట్ గెస్ట్‌లుగా టాలీవుడ్ టాప్ కమెడియన్లు బ్రహ్మానందం, సునీల్‌తో పాటు సత్య కనిపించబోతున్నారు. ఈ తొలి ఎపిసోడ్ తాలూకు షూటింగ్ మంగళవారం నుంచి హైదరాబాద్‌లో మొదలైంది. ముగ్గురు కమెడియన్ల సినీ జర్నీ, టాలీవుడ్‌లో నిలదొక్కుకునే క్రమంలో వారికి ఎదురైన కష్టాలు, హాస్యనటుల మధ్య పోటీతో పాటు పలు అంశాలతో సరదాగా ఈ టాక్ షో ఉండబోతున్నట్లు సమాచారం. మొత్తం 12 నుంచి పదిహేను ఎపిసోడ్స్‌తో మెగా వెర్స్ ఫస్ట్ సీజన్ స్ట్రీమింగ్ కానున్నట్లు చెబుతోన్నారు. ఈ షోకు పవన్ కళ్యాణ్, రామ్‌చరణ్, నాగబాబుతో పాటు మిగిలిన మెగా యంగ్ హీరోలు కూడా అటెండ్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు.



చూపించినవన్నీ అబద్ధాలే

ఇండియన్ దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్ జీవితం ఆధారంగా ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా 2014లో ఓ సినిమా వచ్చింది. మేరీ కోమ్ పేరుతోనే రూపొందిన ఈ మూవీ కమర్షియల్‌గా పెద్ద హిట్టవ్వడమే కాకుండా నేషనల్ అవార్డును కూడా అందుకుంది. మేరీ కోమ్ పాత్రలో ప్రియాంక నటనకు అప్పట్లో ప్రశంసలు దక్కాయి. తన బయోపిక్‌పై మేరీకోమ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో చూపించినవేవీ నిజాలు కావని అన్నది. సినిమా రిలీజైన 12 ఏళ్ల తర్వాత మేరీకోమ్ తన బయోపిక్‌పై విమర్శలు గుప్పించడం బాలీవుడ్‌లో ఆసక్తికరంగా మారింది. ఈ బయోపిక్ తొంభై శాతం కల్పిత అంశాలతోనే రూపొందిందని, తన నిజ జీవితంలో జరిగిన చాలా సంఘటనలను ఇందులో చూపించ లేదని ఆరోపించింది.

హిట్లు లేకపోయినా తగ్గేదేలే

అదృష్టమంటే శ్రీలీలదేనని అంటున్నాయి దక్షిణాది సినీ వర్గాలు. ఈ కన్నడ బ్యూటీ హిట్టు అందుకొని నాలుగైదేళ్లు దాటిపోయింది. వరుస డిజాస్టర్లతో ఈ అమ్మడి కెరీర్ క్లోజ్ అయ్యిందంటూ పుకార్లు మొదలయ్యాయి. హీరోయిన్‌గా మళ్లీ అవకాశాలు రావడం కష్టమేనని అంతా అనుకున్నారు. ఈ విమర్శలతో సంబంధం లేకుండా మళ్లీ సినిమాల జోరు పెంచుతోంది శ్రీలీల. ప్రస్తుతం రజనీకాంత్ ధర్మన్‌తో పాటు ధనుష్ ఓం లో నటిస్తోన్న శ్రీలీల తాజాగా మరో రెండు సినిమాలకుగ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అజిత్ హీరోగా ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో డేర్‌డెవిల్ పేరుతో ఓ పాన్ ఇండియన్ మూవీ రాబోతుంది. తేజా సజ్జా హీరోగా కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన మిరాయ్ 150 కోట్ల వసూళ్లను దక్కించుకుంది. ఈ సినిమాకు మిరాయ్ 2 పేరుతో సీక్వెల్ రాబోతుంది. ఈ సీక్వెల్‌లో శ్రీలీల హీరోయిన్‌గా కనిపించబోతున్నట్లు చెబుతున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌లో అడుగుపెట్టనుందని అంటున్నారు.

ఓటీటీలోకి సిగ్మా

తమిళనాడు సీఎం దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమైన సిగ్మా మూవీ ఓటీటీలోకి వచ్చేస్తోంది. సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమా అక్టోబర్ 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఐదు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. రెండు భాషల్లో భారీ స్థాయిలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. దాదాపు 30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ పది కోట్ల లోపే వసూళ్లను దక్కించుకుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.